# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 94 EDITOR:CHERUKU UPENDAR, DATE : SATURDAY 05 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 94 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 5 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-


బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా

## బండి ప్రమాణ స్వీకారం




న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

ఢిల్లీలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, మాజీ తాజా బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి గా ప్రమాణ స్వీకారం చేసారు. వేద పండితుల ఆశీస్సుల తో సంజయ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి గా మిగతా 2లో...

చంద్రుని కక్ష్యలోకి

## చంద్రయాన్




బెంగళూరు- ప్రభాతసూర్యుడు

భారత్ పతిష్టాత్మకంగా ప్రయోగించిన చంద్రయాన్-3 ఆగస్టు 5న చంద్రుని ప్రభావ పరిధిలోకి ప్రవేశిస్తుందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తెలిపింది. ఈ ప్రయోగంలో అత్యంత కీలకమైన దశ 5వ తేదీన జరుగనుంది. ఈ మిషన్‌లో అతి క్లిష్టమైన దశ చంద్రయాన్‌ను చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టడం. అంతరిక్ష నౌక వేగాన్ని తగ్గించి కచ్చితమైన ప్రణాళికతో చేస్తేనే చంద్రుని కక్ష్యలోకి ప్రవేశపెట్టడానికి సాధ్యమవుతుంది. చంద్రుని గురుత్వాకర్షణ చంద్రయాన్-3ని అందుకోవడంలో విఫలమైతే విపరీతమైన పరిణామాలు ఉంటాయి. భూమి మిగతా 2లో...

ఆర్టీసీ బిల్లుకు...

## బీఆర్ఎస్ సై తమిళసై నై





● అసెంబ్లీలో ఆర్టీసీ విలీనం బిల్ పై సస్పెన్స్ ● అనుమతికి సమయం కావాలన్నారు గవర్నర్

● విలీనం చేస్తే ఆసంస్థలో పనిచేస్తున్న 43,373 మందికి ప్రభుత్వ ఉద్యోగులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అసెంబ్లీలో ఆర్టీసీ విలీనం బిల్ పై సస్పెన్స్ కొనసాగుతోంది. మనీ బిల్ కావడంతో.. గవర్నర్ ఆమోదానికి పంపించింది సర్కార్. బిల్ కు గవర్నర్ ఆమోదం తెలపలేదు. గవర్నర్ ఆమోదం కోసం తెలంగాణ అసెంబ్లీ ఎదురుచూస్తోంది. న్యాయ సలహా తీసుకొని సమస్యలు రాకుండా చూసుకునేందుకు ఆర్టీసీ విలీనం బిల్లు అనుమతికి సమయం కావాలన్నారు గవర్నర్ తమిళిసై. కావాలనే గవర్నర్ ఈ బిల్లుపై స్పందించలేదన్న విమర్శలపై ఆమె స్పందించారు. తనకు బిల్లు మొన్న మధ్యాహ్నం అందిందని.. కొంత సమయం అవసరమని ?మె స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలను రేపటితో ముగించాలని సర్కార్ చూస్తోంది. ఆర్టీసీ విలీన బిల్ ను ఇవాళ కానీ రేపు గానీ వస్తే.. ఆదివారం రోజు కూడా సభ నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఒక వేళ మిగతా 2లో...

రాహుల్‌కి సుప్రీంలో

## భారీ ఊరట

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు



పరువు నష్టం దావా కేసులో ఎట్టకేలకు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. రాహుల్‌ని దోషిగా తేల్చిన తీర్పుపై స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది. సుప్రీం కోర్టు తీర్పుతోనే రాహుల్ రాజకీయ భవితవ్యం ఆధారపడి ఉందన్న వాదనల నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కాంగ్రెస్‌కి ఉపశమనం కలిగించింది. కోర్టులో రాహుల్ తరపున వాదించిన అభిషేక్ మను సింఘ్వీ కొత్త వాదన తెరపైకి తీసుకొచ్చారు. రాహుల్ గాంధీపై పరువు నష్టం దావా వేసిన పూర్ణేష్ మోదీ ఇంటి పేరు "మోదీ" కాదని, అది భూటాల అని వివరించారు. అలాంటప్పుడు ఇది పరువు నష్టం మిగతా 2లో...

## త్వరలోనే తెలంగాణ పీఆర్సీ..

ఉద్యోగ సంఘాలతో భేటీలో సీఎం కేసీఆర్

హైదరాబాద్- ప్రభాత సూర్యుడు



ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభవార్త చెప్పారు. త్వరలోనే ఉద్యోగులకు వేతన సవరణ కమిషన్(పీఆర్సీ)తో పాటు మధ్యంతర భృతిని ప్రకటిస్తామని, ఈహెచ్సీ పక్కాగా అమలు చేస్తామని ఉద్యోగ సంఘాలతో జరిగిన భేటీలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. 2వ పీఆర్సీ ని ఏర్పాటు చేసి, 2023 జూలై 1నుంచి అమలయ్యేలా ఏఆర్ ను ప్రకటించాలని ఉద్యోగులు కోరగా.. సీఎం సానుకూలంగా స్పందించారు. ఇవాళ లేదా రేపు అసెంబ్లీలో పీఆర్సీ కమిషన్ , మధ్యంతర భృతిపై సీఎం కేసీఆర్ ప్రకటన చేసే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాలకు ముందు తెలంగాణ టీఎన్‌జీవోలు, తెలంగాణ ప్రభుత్వ అధికారుల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. పీఆర్సీ, హెల్త్ కార్డుల జారీ అంశాలపై వారితో మాట్లాడారు.. వారు అడిగిన ప్రశ్నలకు ఆయన సానుకూలంగా స్పందించినట్లుగా సమాచారం.సమావేశం ముగిసిన తర్వాత ఉద్యోగ సంఘాల నేతలు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే పీఆర్సీతోపాటూ మధ్యంతర భృతి కూడా ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని వెల్లడిచారు. అలాగే ఉద్యోగులకు మెరుగైన హెల్త్ కార్డు సదుపాయంను కల్పించాలని చూస్తున్నట్లుగా సీఎం కేసీఆర్ తెలిపారు. అందువల్ల అసెంబ్లీలో పీఆర్సీ, మధ్యంతర భృతిపై ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేస్తారనే టీఎన్‌జీవో నాయకులు అనుకుంటున్నారు. రెండో పీఆర్సీ ఏర్పాటు చేసి.. జులై 1, 2023 నుంచి అమల్లోకి తేవాలనీ, మధ్యంతర భృతిని ప్రకటించాలని తెలంగాణ ఉద్యోగుల ప్రతినిధులు మిగతా 2లో...

కమలం గూటికి

## చీకోటి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

చికోటి ప్రవీణ్ తెలంగాణలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. కేసినో కేసులో ఈడీ విచారణ ఎదుర్కొంటున్న చికోటి ప్రవీణ్ గత కొంతకాలంగా రాజకీయాల్లోకి వస్తాడని ప్రచారం సాగింది. బీజేపీలోకి త్వరలోనే జాయిన్ అవుతున్నట్లు వార్తలు కూడా వచ్చాయి. ఇటీవల తన పొలిటికల్ ఎంట్రీ పై చికోటి ప్రవీణ్ చేసిన వ్యాఖ్యాల ద్వారా బీజేపీలో జాయిన్ అవ్వడం ఖాయం అన్నట్టుగా తేలిపోయింది. హిందుత్వం మిగతా 2లో...

ఆగస్టు 31న ఇండియా

## సమావేశం



ముంబై- ప్రభాత సూర్యుడు

మోదీ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన ఇండియా కూటమి ఎన్నికల వ్యూహాలపై కసరత్తు మొదలు పెట్టింది. ఇప్పటికే యూపీఏ పేరుని తొలగించి కొత్త పేరుతో ముందుకొచ్చింది. 26 పార్టీలు ఇందులో చేరాయి. రెండు సార్లు సమావేశమయ్యాయి ఈ పార్టీలు. ఇప్పుడు మూడోసారి భేటీ కానున్నాయి. ఈ నెల 31, ఆగస్టు 1వ తేదీల్లో ముంబయి వేదికగా మీటింగ్ జరగనుంది. చివరిసారి జులై 17,18వ తేదీల్లో బెంగళూరులో ఈ పార్టీల కీలక నేతలు సమావేశమయ్యారు. ఆ సమయంలోనే జఖంని ఇండియా గా మార్చుతూ కీలక మిగతా 2లో...

వరద నష్టంపై అసెంబ్లీలో

## మాటల మంటలు

హైదరాబాద్- ప్రభాత సూర్యుడు



వరద నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారని వరద నష్టంపై సరైన ఆధారాలు లేకుండా కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతున్నారని మంత్రి కేటీఆర్ అసెంబ్లలో మాట్లాడారు. రాష్ట్రంలో సంభవించిన వరదలపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడారు. పంట నష్టం కోసమే రూ. 1500 కోట్లు విడుదల చేయాలని కానీ.. మంత్రి వర్గంలో ఐదు వందల కోట్లు మాత్రమే విడుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న మంత్రి కేటీఆర్ వరద నష్టం అంచానను శ్రీధర్ బాబు ఎలా చెబుతారని ప్రశ్నించారు. వరద నష్టంపై గాలి మాటలు మాట్లాడొద్దు.. వరి పంటలో రెండు రోజులు నీళ్లున్నా నష్టం జరగదని స్పష్టం చేశారు. సోయా, పత్తి పంటలో నీళుంటే నష్టం జరుగుతుంది. ఇదేది ఆలోచించకుండా స్వీపింగ్ రిమార్క్స్ చేస్తున్నారని శ్రీధర్ బాబుపైమమండి పడ్డారు. ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కేసీఆర్ రుణమాఫీ ప్రకటన చేయగానే కాంగ్రెసోళ్ల ఫ్యూజులు ఎగిరిపోయాయి. దీంతో అనవసర ఆరోపణలు చేస్తున్నారు. హేతుబద్ధంగా, శాస్త్రీయంగా ఆధారాలు చూపించాలి. రైతులు అందర్నీ గమనిస్తున్నార న్నారు. అయితే తాము చెప్పేది పూర్తిగా వినాలని అధికారపక్షానికి సహనం ఉండాలన్నారు. అదే సమయంలో కేటీఆర్ రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తామని చెప్పిన వారు మాకు నీతులు చెప్పడం సరికాదు. రెండు సార్లు మిగతా 2లో...

## రేవంత్ రెడ్డి హర్షం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాహుల్ గాంధీ పై బీజేపీ నేతలు వేసిన కేసులలో సుప్రీం కోర్ట్ స్టే ఇవ్వడం పట్ల టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. న్యాయం గెలిచింది. బీజేపీ ప్రభుత్వ కుట్రలు చిత్తయ్యాయి. కుట్ర పూరితంగా రాహుల్ గాంధీ మిగతా 2లో...

## త్వరలోనే తెలంగాణ పీఆర్సీ..

(మొదటిపేజీ తరువాయి)

సీఎం కేసీఆర్‌ని అభ్యర్థించారు. పీఆర్సీతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ భీమాలో అవకాశాలు పెంచాలని.. ఇందు కోసం ప్రత్యేకంగా ఓ ట్రస్టును ఏర్పాటు చేయాలని, దీంతో మెరుగైన వైద్యం అందేలా ఈహెచ్ఎస్‌ను అందించాలని ఉద్యోగుల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిసింది. అలాగే ప్రభుత్వం తెచ్చిన పీపీఎస్ పెన్షన్ విధానాన్ని తొలగించి.. ఓపీఎస్‌ను తేవాలని ఉద్యోగులు కోరినట్లు సమాచారం.తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు, ప్రస్తుత సర్కార్‌కు ఇదే చివరి సెషన్, మరో మూడు నాలుగు నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయ్!. అందుకే, తాము చేసింది చెప్పుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం? వైఫల్యాలను ఎండగట్టేందుకు విపక్షాలు ఢీ అంటే ఢీ అంటున్నాయ్!. అయితే, అంచనాలకు భిన్నంగా సాగింది తొలిరోజు సెషన్. ఒకే ఒక్క సంతాప తీర్మానంతో శాసనసభ వాయిదాపడితే, మండలిలో మాత్రం వరదలపై లైట్ హీటెడ్ డిస్కషన్స్ జరిగాయ్!. ఇక, శాసనసభలో కూల్‌గానే కనిపించిన విపక్ష ఎమ్మెల్యేలు? హాట్ కామెంట్స్‌తో ఔట్‌సైడ్ హీట్ పుట్టించారు. సభ ముందుకు ఏడు కీలక బిల్లులు రానున్నాయి. భారీ వర్షాలు, వరదలపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ జరగనుంది. మండలిలో విద్య, వైద్యంపై చర్చ జరగనుంది. దీంతోపాటు ఉద్యోగల డిమాండ్లపై సీఎం కేసీఆర్ కీలక ప్రకటన చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## రాహుల్‌కి సుప్రీంలో భారీ ఊరట

(మొదటిపేజీ తరువాయి)

కిందకు ఎలా వస్తుందని వాదించారు అభిషేక్. దేశంలో మోదీ ఇంటి పేరుతో 13 కోట్ల మంది ఉన్నారని, కానీ కేవలం బీజేపీకి చెందిన వాళ్లు మాత్రమే దీనిపై అనవసరంగా రియాక్ట్ అవుతున్నారని అన్నారు. ఈ కేసులో కావాలనే రాహుల్ గాంధీకి గరిష్ఠ శిక్ష వేశారని ఆరోపించారు. ఈ కారణంగా ఆయన 8 ఏళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని, ఇదంతా కుట్ర అని వాదించారు సింఘ్వీ. ఈ కేసు కారణంగా రాహుల్ పార్లమెంట్ సమావేశాలకు హాజరు కాలేకపోతున్నారని వివరించారు. ఈ వాదనలు విన్న సుప్రీంకోర్టు...రాహుల్‌ని దోషిగా తేల్చిన తీర్పుపై స్టే విధించింది. రాహుల్‌కి రెండేళ్ల జైలు శిక్ష విధించడానికి సరైన కారణమేదీ ట్రయల్ కోర్టు చూపించలేదని జస్టిస్ పీకే మిశ్రా ఈ సందర్భంగా ప్రస్తావించారు. "ఆయన కాస్త అభ్యంతరకరంగా మాట్లాడారన్నది వాస్తవమే. పబ్లిక్ లైఫ్‌లో ఉండే వ్యక్తులు ప్రసంగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అయినా...ట్రయల్ కోర్టు జడ్జ్ రాహుల్ రెండేళ్ల జైలు శిక్ష వేయడానికి కారణమేంటన్నది స్పష్టంగా చెప్పలేదు. ఇంత గరిష్ఠ శిక్ష వేయాల్సిన అవసరం ఏమొచ్చిందో అర్థం కాలేదు. ఒక్క రోజు శిక్ష తగ్గించి వేసినా రాహుల్ ఎంపీ సభ్యత్వం కోల్పోయి ఉండే వారు కాదు"- జస్టిస్ బీఆర్ గవాయ్

ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రాహుల్‌ని దోషిగా తేల్చిన తీర్పుపై స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది. "ఈ వాదనలు పరిశీలించిన తరవాత రాహుల్‌కి గరిష్ఠ శిక్ష వేయడానికి గల కారణాలను ట్రయల్ కోర్టు ఇవ్వలేదని స్పష్టమవుతోంది. అందుకే...రాహుల్‌ని దోషిగా తేల్చిన తీర్పుపై స్టే విధిస్తున్నాం"- సుప్రీంకోర్టు రాహుల్ వ్యాఖ్యల్ని ఉద్దేశపూర్వకంగానే తీవ్రమైన నేరంగా పరిగణించారని, ఇది బెయిలబుల్ అఫెన్స్ అని తేల్చి చెప్పారు అభిషేక్ సింఘ్వీ."ఇది బెయిలబుల్ కేసు. ఆయన సమాజానికి వ్యతిరేకంగా ఏమీ మాట్లాడలేదు. ఎవరినీ కిడ్నాప్ చేయలేదు. హత్యా చేయలేదు. అయినా ఆయన వ్యాఖ్యల్ని తీవ్రమైన నేరంగా ఎలా పరిగణిస్తారు..? రాహుల్ గాంధీ క్రిమినల్ కాదు. బీజేపీ నేతలు కావాలనే ఆయనపై ఎన్నో కేసులు పెట్టార వివరించారు.

## కమలం గూటికి చీకోటి

(మొదటిపేజీ తరువాయి)

అనేది తన రక్తంలోనే ఉందని ఒకవేళ పొలిటికల్ గా వెళితే నేను బీజేపీలోనే జాయిన్ అవుతానని కామెంట్స్ చేశారు చీకోటి ప్రవీణ్ కుమార్. హిందువుగానే పుట్టా హిందువుగానే చస్తా అనే వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. అయితే మరికొందరు కేవలం కేసుల నుంచి తప్పించుకునేందుకు మాత్రమే బీజేపీలోకి జాయిన్ అవుతున్నారని సెటైర్లు కూడా వేస్తున్నారు.ప్రస్తుతం క్యాసినో కింగ్ చికోటీ రాజకీయాల్లోకి రావడానికి రంగం సిద్ధమైనట్టుగా తెలుస్తుంది. తాజాగా ఢిల్లీలో బండి సంజయ్, డీకే అరుణ అతనికి శాలువా కప్పి సత్కరించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ మధ్య కాలంలో చికోటి తరచు బీజేపీ నాయకులతో కలవడం జరుగుతూనే ఉంది. బీజేపీలో చేరడానికి లైన్ క్లియర్ అయినట్టుగా బీజేపీ అధిష్ఠానం సిద్ధంగా ఉన్నట్టుగా కూడా ప్రస్తుతం వార్తలొస్తున్నాయి. ఎల్బీ నగర్, ఉప్పల్, ఇబ్రహీంపట్నంలో ఏదో ఒక స్థానం నుండి పోటీచేయాలని చికోటి అడుగుతున్నట్టుగా తెలుస్తుంది.అయితే ఇన్ని కేసులల్లో ఉన్న చికోటిని బీజేపీ చేర్చుకోదు అన్న వాదనలు కూడా లేకపోలేదు. నిబంధనలకు విరుద్ధంగా జంతువులను పెంచడం, కేసినో నిర్వహణ ఆర్థిక లావాదేవీలు లాంటి అనేక కేసులు చీకోటిపై నడుస్తున్నాయి. చికోటిని పార్టీలోకి చేర్చుకుంటే పార్టీ లాభం కంటే నష్టమేనని కొందరు అభిప్రాయపడుతున్నారట. చిన్న వ్యాపారంగా స్టార్ట్ అయి కేసినో డాన్ గా ఎదిగిన చికోటిని బీజేపీ చేర్చుకుంటుందా లేక పునరాలోచన చేస్తుందా వేచి చూడాలి.

# చంద్రుని కక్ష్యలోకి చంద్రయాన్

(మొదటిపేజీ తరువాయి)

గురుత్వాకర్షణ శక్తి కారణంగా అంతరిక్ష నౌక చంద్రునిపై కూలిపోవచ్చు లేదా దాని నుంచి దూరంగా ఎగిరిపోయే అవకాశం ఉంది. ఆ తరువాత చంద్రుని సహజ కక్ష్య ప్రకారం అంతరిక్ష నౌక భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యలోకి ప్రవేశించవచ్చు.ఫలితంగా భూమికి అత్యంత సమీప బిందువు (పెరిజీ) సుదూర బిందువు (అపోజీ) మధ్య దీర్ఘవృత్తాకార కక్ష్యలో తిరుగుతూ ఉంటుంది. ఖగోళ వస్తువుల గురుత్వాకర్షణ శక్తులతో భూమి వైపు చంద్రయాన్-3 ప్రయాణం ప్రభావితమవుతుంది. వ్యోమనౌక చంద్రుని ఉపరితలానికి చాలా దగ్గరగా కక్ష్యలో ఉంటే, చంద్రుని గురుత్వాకర్షణకు అది కూలిపోయే ప్రమాదం ఉంది. ఈ రెండింటికి విరుద్ధంగా.. ఉపగ్రహం చంద్రుని నుంచి కొంచెం దూరంగా ఉంటే భూమి గురుత్వాకర్షణ శక్తి అంతరిక్ష నౌకను బయటకు లాగి, చంద్రునికి దూరంగా విసిరేస్తుంది. చంద్రయాన్ భూమి నుంచి గురుత్వాకర్షణ శక్తి లేకుండా అంతరిక్షంలో తేలుతుంది. భూమి నుంచి వేగం, దూరం మిశ్రమం వ్యోమనౌక పడిపోకుండా అంతరిక్షంలోకి విసిరేయకుండా సమతుల్యత పాటిస్తుంది.

ఈ సమతుల్యతే చంద్రుడిని భూమి చుట్టూ తిరిగేలా చేస్తుంది. ఇదే సూత్రం చంద్రయాన్-3 తిరుగు ప్రయాణంలో వర్తిస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఇస్రో చంద్రయాన్‌ను తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు అంతరిక్ష నౌకకు ఆదేశాలు, సూచనలు ఇస్తుంది. ఈ దశలో ఖచ్చితమైన లెక్కలు, సమయం చాలా కీలకం. ఏ మాత్రం తేడా జరిగినా అంతరిక్ష నౌక అంతరిక్షంలో పోవడం లేదా, భూమి లేదా చంద్రునిపై క్రాష్ అవుతుంది. అదే జరిగితే, మిషన్‌ను మళ్లీ చంద్ర కక్ష్యలోకి ప్రవేశపెట్టడానికి తగినంత ఇంధనం ఉండకపోవచ్చని ఇస్రో మాజీ అధికారి ఒకరు తెలిపారు. ఇక్కడ మరో సమస్య ఏర్పడేందుకు అవకాశం ఉంది. రేడియేషన్‌తో కూడిన స్పేస్‌లో అంతరిక్షనౌక ఎక్కువ సేపు ఉండడం ద్వారా కొన్ని సాధనాలు పనిచేయకపోవచ్చు.ప్రస్తుతం నిపుణులను ఆందోళనకు గురిచేసే విషయం ఏమిటంటే శుక్రగ్రహంపైకి అంతరిక్ష నౌకను పంపిన జపాన్‌కు ఇదే పరిస్థితి ఎదురైంది. 2010 డిసెంబరులో జపాన్ అకాట్‌సుకీ అంతరిక్ష నౌకను శుక్రుడి కక్ష్యలోకి ప్రవేశించడానికి ప్రయత్నించినప్పుడు కక్ష్యపెంపు విజయవంతం కాలేదు, ప్రణాళిక ప్రకారం గ్రహం కక్ష్య ద్వారా అంతరిక్ష నౌకను స్వాధీనం చేసుకోవడంలో విఫలమైంది. ఆర్బిట్ ఇన్సర్షన్ బర్న్ సమయంలో స్పేస్‌క్రాఫ్ట్ ప్రధాన ఇంజిన్‌లో లోపం కారణంగా ఇది సంభవించింది. ఈ వైఫల్యం ఫలితంగా, అకాట్‌సుకీ మొదటి ప్రయత్నంలోనే శుక్రగ్రహం చుట్టూ స్థిరమైన కక్ష్యలోకి ప్రవేశించే అవకాశాన్ని కోల్పోయింది. పరిస్థితిని విశ్లేషించి, అవసరమైన సర్దుబాట్లు చేసిన తర్వాత, ఏంచీం డిసెంబర్ 2015లో రెండవ ప్రయత్నాన్ని విజయవంతంగా అమలు చేసింది. ఈ ప్రయత్నంలో, స్పేస్‌క్రాఫ్ట్ ఇంజిన్‌లు సరిగ్గా పనిచేయడంతో అకాట్‌సుకీ విజయవంతంగా వీనస్ చుట్టూ ఉన్న దీర్ఘవృత్తాకార కక్ష్యలోకి ప్రవేశించింది.

## రేవంత్ రెడ్డి హర్షం

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ.పదవిపై అనర్హత వేటు వేయడం, అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించడం లాంటి చర్యలు దుర్మార్గమని అన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు పట్ల దేశంలో హర్షాతిరేకం వ్యక్తం అవుతోంది. న్యాయం గెలిచింది. ప్రజల్లో చట్టం, న్యాయం పట్ల మళ్ళీ విశ్వసం పెరిగింది. బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకున్నారు. ప్రజలు రాహుల్ గాంధీకి అండగా నిలిచారని అన్నారు..

## ఆర్టీసీ బిల్లుకు బీఆర్ఎస్ సై ... తమిళిసై నై

(మొదటిపేజీ తరువాయి)

గవర్నర్ రేపటి వరకు ఆమోదిం చకపోతే ప్రభుత్వం ఏం చేస్తుందనే ఆసక్తిగా మారింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఇటీవల రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ఆసంస్థలో పనిచేస్తున్న 43 373 మంది ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు.టీఎస్‌ఆర్టీసీ బిల్లు వ్యవహారం గవర్నర్, గవర్నమెంట్ మధ్య మరోసారి వివాదం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో కీలకమైన బిల్లులు ఆమోదించుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్న టైంలో కొన్నింటికి గవర్నర్ నుంచి ఆమోదం లభించకపోవడంతో వివాదానికి కారణవుతోంది. టెక్నికల్‌గా ఇది ఆర్థిక బిల్లు అయినందున ముందు గవర్నర్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే ఇప్పుడు ఈ బిల్లు అనుమతి కోసం గవర్నర్ తమిళిసై వద్దకు పంపించి ప్రభుత్వం. ఈ సమావేశాల్లో కచ్చితంగా ఆర్టీసీ విలీనం బిల్లును ఆమోదించుకోవాలని భావిస్తోంది ప్రభుత్వం.

శాసన సభ వర్షాకాల సమావేశాలను మూడు రోజుల్లో ముగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించుకుంది. అయితే ఇప్పటికే రెండు రోజులు సమావేశాలు పూర్తయ్యాయి. ఇంకొక రోజు మాత్రమే మిగిలి ఉంది. అయితే ఇంత వరకు గవర్నర్ నుంచి ఆర్టీసీ విలీనం బిల్లుపై ఎలాంటి కదలిక లేదు. దీనిపై బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఆగ్రహంతో ఉన్నారు. చాలా మంది పేదలకు న్యాయం చేద్దామని చూస్తుంటే రాజ్‌భవన్ నుంచి సానుకూల స్పందన రాలేదంటున్నారు. మొదటి నుంచి గవర్నర్ ఇదే తీరున వ్యవహరిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. వర్నర్ తమిళ్ సై ప్రస్తుతం రాష్ట్రంలో అందుబాటులో లేరు.. ఆమె పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కూడా కావడంతో అక్కడ నుంచి పర్యటిస్తున్నారు. సోమవారం లేదా మంగళవారమే ఆమె హైదరాబాద్కు వచ్చే అవకాశం ఉంది. అయితే ఆర్టీసీ బిల్లు పై స్పందించిన గవర్నర్? ఇప్పటికిప్పుడు ఆమోదించడం సాధ్యం కాదని న్యాయపరమైన సలహాలు, బిల్లులో ఉన్న అంశాలను పరిశీలించిన తర్వాతనే ఆమోదిస్తామంటూ ప్రకటన జారీ చేశారు.దీనిపై ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గవర్నర్ బిల్లును ఆమోదించకపోతే చలో రాజభవన్ పిలుపునివ్వడానికి కూడా కూడా మేము సిద్ధంగా ఉన్నామంటూ చెప్తున్నారు కార్మిక సంఘాల నేతలు. అసలే ఎన్నికల సమయం ఈ అంశాన్ని అన్ని పార్టీలు రాజకీయంగా వాడుకునేందుకు సిద్ధమవుతున్నాయి. ముందు ముందు రోజుల్లో ఆర్టీసీ విలీనం హాట్ టాపిక్ గా మారనుంది. కాగా ఈ అంశంపై ఇప్పటికే ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేస్తుంది. ఇప్పటికే ఇబ్బంది కలిగిస్తున్న గవర్నర్ వైఖరి.. ఖీఅ బిల్లు విషయంలో చేస్తున్న తాత్సారం? పేదలు, నిమ్న వర్గాలు అధికంగా వున్న ూఖీఅ కార్మికుల కుటుంబాలకు మరిన్ని ఇబ్బందులు కలిగించే ప్రమాదం ఉందని పేర్కొంది. బిల్లును ఆమోదించాలా లేదా అన్నది గవర్నర్ ఇష్టం. ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు సమయం తీసుకునే అవకాశం ఉంది. ఆర్టీసీ బిల్లు విషయంలో గవర్నర్ అభ్యంతరం చెప్పడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఆర్టీసీలో కేంద్ర ప్రభుత్వ వాటా కూడా ఉంది. ఇలాంటి సమయంలో.. బిల్లు విషయంలో న్యాయపరమైన సలహా తీసుకోవడానికి తమిళిసై ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రక్రియ వారం రోజులపైగా సాగితే.. ప్రభుత్వ ప్రయత్నాలకు ఇబ్బంది ఎదురయినట్లే అనుకోవచ్చు. మరో వైపు గవర్నర్ బిల్లును పెండింగ్‌లో పెట్టడంపై ఆర్టీసీ ఉద్యోగులు మండిపడుతున్నారు. శనివారం "చలో రాజ్ భవన్" కార్యక్రమం చేపట్టాలని ఆర్టీసీ ఉద్యోగులు నిర్ణయించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం పంపిన బిల్లుకు ఆమోదం తెలుపని తెలంగాణ గవర్నర్ తమిళిసై.. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు రేపు శనివారం చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించనున్నారు.

## ముందస్తు ఎన్నికలు సూచనలు

గుంటూరు- ప్రభాత సూర్యుడు

ఇది ఎన్నికల సంవత్సరంలా కనిపిస్తోంది, ఏపీలో తాజాగా జరుగుతున్న పరిణామాలు గమనిస్తే రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు జరిగే సంకేతాలు కనిపిస్తున్నాయని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడుతూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముందస్తు ఎన్నికల సంకేతాలను పార్టీ నేతలు దృష్టిలో పెట్టుకోవాలని నడుచుకోవాల న్నారు. రాజకీయ పార్టీ పెట్టడం అంత ఈజీ కాదని, ఒకవేళ పార్టీ స్థాపించినా రన్ చేయడం తేలిక కాదన్నారు. బెదిరింపులకు భయపడకుండా తనకు మద్దతుగా నిలిచిన వారికి, పార్టీకి అండగా నిలిచిన వారికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ 10 ఏళ్ల కాలంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాం అని, విలువలు పాటించే వ్యక్తులు రాజకీయాల్లోకి రాకూడదని, అలాంటి పరిస్థితులు కల్పించాలని అధికార వైసీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇందుకు వైజాగ్ లో తన పర్యటనను గుర్తుచేశారు. చిత్తూరు, శ్రీకాళహస్తిలో గొడవలు అదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. సీఎం జగన్ పాలన ఎలా ఉందంటే.. రాజకీయం అంటే భయ౦ పెట్టడం, బెదిరించడం అనేలా ఉందన్నారు. రాజకీయం అంటే బాధ్యత, జవాబుదారీతనం ఉండాలని పవన్ అభిప్రాయపడ్డారు.

జగన్ అనే అరాచకశక్తిపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని జనసేన శ్రేణులకు ఈ సందర్భంగా పవన్ పిలుపునిచ్చారు

## వరద నష్టంపై అసెంబ్లీలో మాటల మంటలు

(మొదటిపేజీ తరువాయి)

రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతుబంధు ప్రవేశపెట్టి 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారని గుర్తు చేశారు. తెలంగాణలోని రైతాంగానికి మూడు గంటల కరెంట్ సరిపోతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాహాటంగా వ్యాఖ్యానించారని కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో 6 గంటల కరెంట్ ఇచ్చి రైతులను చావగొట్టాం.. అవకాశం ఇస్తే మూడు గంటల కరెంట్ ఇస్తాం. 24 గంటల కరెంట్ ఇచ్చే ప్రసక్తే లేదని వారి అధ్యక్షుడు నిర్ద్వందంగా చెప్పారు. కెమెరాల ముందు చెప్పిండు. శ్రీధర్ బాబు మాకు నీతులు చెప్పే ముందు.. వారి పార్టీ విధానం చెప్పాలని డిమాండ్ చేశారు కేటీఆర్. ఉచిత్ విద్యుత్ అంశంపై ప్రత్యేకంగా చర్చ పెడితే.. సిద్ధమని కాంగ్రె?స నేతలు స్పష్టం చేశారు. వరద నష్టంపై మాట్లాడకుండా..టాపిక్ ను డైవర్ట్ చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. అసలు ఉచిత విద్యుత్ ప్రారంభించింది కాంగ్రెస్ అని భట్టి విక్రమార్క తెలిపారు. చెక్ డ్యాముల విషయంలో శ్రీధర్ బాబు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంతో హరీష్ రావు ఖండించారు. తర్వాత మాట్లాడిన కేటీఆర్ రైతుబీమా తెలంగాణలో తప్ప మరెక్కడా అమలు చేయడం లేదు. శాస్త్రీయంగా ఆధారాలుంటేనే మాట్లాడాలి. దుష్ప్రచారం చేయడం సరికాదు. పూర్తి ఆధారాలతో మాట్లాడే సత్తా ప్రభుత్వానికి ఉంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఆగస్టు 31న ఇండియా సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటన చేశారు. తొలిసారి బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో పట్నాలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలోనే కూటమి కన్వీనర్ పేరుని ప్రకటించే అవకాశాలున్నాయి. ఇండియా పేరుతో కూటమి కట్టినా...ఇప్పటి వరకూ దీన్ని లీడ్ చేసేది ఎవరు అన్నది క్లారిటీ ఇవ్వలేదు నేతలు. గతంలో చాలా సందర్భాల్లో బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పేరు వినిపించింది. ఆయన పేరు దాదాపు ఖరారైనట్టే అనుకున్నారంతా. కానీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు ఇండియా కూటమి. అందుకే..ఔఆం పదేపదే ఇండియా కూటమిపై విమర్శలు చేస్తూనే ఉంది. లీడర్ లేని సైన్యం దేనికంటూ సెటైర్లు వేస్తోంది. ఇప్పటికైనా వీటికి చెక్ పెడుతూ కన్వీనర్ పేరుని ప్రకటించాలని భావిస్తోంది ఇండియా కూటమి. అటు ప్రధాని మోదీ మాత్రం ఇండియా కూటమిపై విమర్శలు ఆపడం లేదు. అది ఇండియా కూటమి కాదని, ఘమండియా (పొగరు) కూటమి అంటూ తీవ్రంగానే విరుచుకు పడుతున్నారు. రెండో సమావేశం జరిగిన తరవాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక నిర్ణయం తీసుకున్నారు. 11 మంది సభ్యులతో కూడిన ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఇండియా కూటమిలో పార్టీల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు రాకుండా చూడడమే ఈ కమిటీ పని. ఇదే కమిటీ కన్వీనర్ పేరునీ ప్రకటించే అవకాశముంది.

**కూటమిపై కేసు..**

దేశంలో విపక్ష పార్టీలు అన్నీ కలిసి కూటమికి ఇండియా అని పేరు పెట్టుకోవడంపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై పోలీస్ కేసు కూడా నమోదైంది. కాంగ్రెస్ పార్టీ సహా మొత్తం 26 రాజకీయ పార్టీలు దేశం పేరును తప్పుడు ప్రయోజనం కోసం వాడుకుంటున్నాయని డాక్టర్ అవినాష్ మిశ్రా అనే వ్యక్తి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఢిల్లీలోని బరాఖంబా పోలీస్ స్టేషన్ లో ఆయన పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. 1950 నాటి ఎంబ్లమ్స్ యాక్ట్‌లో పొందుపరిచిన అంశాల ఆధారంగా ప్రతిపక్ష కూటమి ఆమోదించుకున్న పేరుపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ పేరు సదరు చట్టానికి విరుద్ధంగా ఉందని ఆయన వివరించారు. దీనిపై విచారణ చేపట్టాలని ఆయన కోరారు.ఎ - ఇండియా, ఔ - నేషనల్, ఆ - డెమొక్రాటిక్, ఎ - ఇంక్లూజివ్, ం - అలయెన్స్ (ఎఔఆఎం)గా నూతన కూటమికి పేరు పెట్టారు.

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి, రాష్ట్ర కార్య దర్శి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**బండి సంజయ్ కు వేలాది మంది కార్యకర్తల అపూర్వ స్వాగతం**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో తొలిసారి హైదరాబాద్ విచ్చేసిన బండి సంజయ్ కు శంషాబాద్ విమానాశ్రయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, బంగారు శ్రుతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, డ్యాన్సులతో బండి సంజయ్ కు కనీవినీ ఎరగని రీతిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బండి సంజయ్ ను భుజాలపైకి ఎత్తుకుని ఎయిర్ పోర్టు నుండి బయటకు తీసుకొచ్చారు.

బీజేపీ జిందాబాద్, బండి సంజయ్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తల మిన్నంటిన నినాదాలతో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ మారుమోగింది. బండి సంజయ్ ను కలిసేందుకు, కరచాలనం చేసేందుకు ఎగబడ్డారు. అందరికీ అభివాదం చేస్తూ సెల్ఫీలు దిగుతూ అయన ముందుకు సాగారు.

## సంపాదకీయం

### విపక్షాలకు అసలైన పరీక్ష

ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడమే లక్ష్యంగా ఐక్యతారాగాన్ని వినిపిస్తున్న ప్రతిపక్షాలు మొదటి పరీక్ష సిద్ధంగా ఉంది. ప్రతిపక్షాల ఐక్యత నేతి బీరలో నెయ్యి మాదిరే అంటూ ఎద్దేవా చేస్తున్న అధికార కూటమికి తమ బలం ఏంటో నిరూపించే అవకాశం వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు (గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ) ప్రతిపక్షాల ఐక్యతకు తొలి పరీక్ష పెడుతోంది. పెద్దల సభలో తగినంత సంఖ్యాబలం లేని అధికార కూటమిని ఆత్మరక్షణలో పడేయడమే కాదు, బిల్లును ఓడించి చెక్ పెట్టే అవకాశం కూడా లేకపోలేదు. మొత్తంగా బిల్లు పాసైనా, ఓడిపోయినా.. తన సమస్యను లోకం సమస్యగా మార్చిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాత్రం రాజకీయ చతురతకు, తెలివితేటలకు ఉదాహరణగా నిలిచారు.దేశ రాజధాని ఢిల్లీ నగరం పూర్తిస్థాయి రాష్ట్రం కాదు. అలాగని పూర్తిగా కేంద్ర పాలిత ప్రాంతం కూడా కాదు. అసెంబ్లీ ఉన్న కేంద్ర పాలిత ప్రాంతంగా చెప్పవచ్చు. ఢిల్లీలో శాంతిభద్రతలు సహా మరికొన్ని అంశాలపై పెత్తనం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికే ఉంటుంది. కొన్ని పాలనాపరమైన విషయాలకు మాత్రమే ఢిల్లీ ప్రభుత్వానికి ఉంటుంది. ఢిల్లీ ప్రభుత్వానికి అధిపతిగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా లెఫ్టినెంట్ గవర్నర్ అధికారం చెలాయిస్తూ ఉంటారు. ఈ అధికార విభజనకు సంబంధించిన అన్ని అంశాలు "గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ చట్టంలో పొందుపరిచి ఉన్నాయి. అధికార విభజన విషయంలో సందిగ్ధత ఉన్న ప్రతి సందర్భంలో కేంద్రం ఈ చట్టాన్ని సవరించుకుంటూ వెళ్తోంది. తాజాగా ఢిల్లీ ప్రభుత్వంలో ఉన్నతాధికారుల బదిలీల విషయంలో ఢిల్లీ ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య విబేధాలు తలెత్తాయి. చివరకు ఈ అంశం భారత సర్వోన్నత న్యాయస్థానానికి చేరుకుంది. ఇందులో రాజ్యాంగపరమైన అంశాలు కూడా ముడిపడి ఉన్నందున రాజ్యాంగ ధర్మాసనం సుదీర్ఘంగా విచారణ జరిపింది. చివరకు ఈ ఏడాది మే నెలలో తీర్పునిస్తూ.. ఉన్నతాధికారుల నియామకాల నిర్ణయాధికారం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికే.. అంటే ఢిల్లీ సర్కారుకే ఉంటుందని, లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉండదని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ ఏడాది మే 11న తీర్పు వెలువరించింది. ఈ తీర్పు వెలువడిన రోజుల వ్యవధిలోనే, అంటే మే 19న కేంద్రం ఉన్నతాధికారుల నియామక, బదిలీ అధికారాలను లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెడుతూ ఢిల్లీ సర్వీసెస్ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఏ ఆర్డినెన్సునైనా 6 నెలల్లోగా పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్ట రూపం తీసుకురావాల్సి ఉంటుంది కాబట్టి.. ఈ వర్షాకాల సమావేశాల్లో కేంద్రం బిల్లు తీసుకొచ్చింది. మంగళవారం కేంద్ర హోంమంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టడం ద్వారా దానికి చట్ట రూపం తీసుకొచ్చే ప్రయత్నం మొదలైంది.చట్టంలో తీసుకొచ్చిన మార్పులు, చేర్పులు, సవరణలు పెద్దవేమీ కాదు. లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాన్ని నిర్వచించే చోట "లెఫ్టినెంట్ గవర్నర్ విచక్షణ మేరకు నడచుకోవాలి అనే పదం ఉన్న చోట "లెఫ్టినంట్ గవర్నర్ పూర్తి విచక్షణ మేరకే వ్యవహరించాలి అనే పదాన్ని చేర్చారు. దాంతో మొత్తం అర్థమే మారిపోతోంది. 2023 మే 19న తీసుకొచ్చిన ఆర్డినెన్సుతో పోల్చితే ఇది లెఫ్టినెంట్ గవర్నర్‌కు మరిన్ని ఎక్కువ అధికారాలు కల్పిస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ద్వారా ఏర్పాటైన ఏదైనా బోర్డు లేదా కమిషన్‌కు ఆఫీస్ బేరర్లు, సభ్యులు లేదా అధిపతులను నియమించే అధికారం కూడా లెఫ్టినెంట్ గవర్నర్ చేతికి రానుంది. బిల్లు ఆమోదం పొందినట్లయితే, ఢిల్లీ మహిళా కమిషన్, ఢిల్లీ జల్ బోర్డు లేదా ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (డీఈఆర్‌సీ) వంటి సంస్థల అధిపతుల నియామకాన్ని కూడా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసి రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ద్వారా తెచ్చుకున్న అధికారాలను లాగేసుకుంటున్న ఈ ఆర్డినెన్సును పాలక ఆమ్ ఆద్మీ పార్టీ (౦౦ఖ) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ బిల్లు పూర్తిగా అప్రజాస్వామికం, చట్ట విరుద్ధం అంటూ వ్యాఖ్యానిస్తోంది. ఈ బిల్లు ఢిల్లీ ప్రజలపై దాడి అని, న్యాయవ్యవస్థను అవమానించడమే కాకుండా సమాఖ్య వ్యవస్థకు ముప్పు ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారు. బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి దానిని ఓడించాలని కోరుతూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఏకంగా వివిధ రాష్ట్రాలు పర్యటించి మరీ ఆయా రాష్ట్రాల్లో పార్టీలు, పాలకుల మద్దతు కోరారు. కేజ్రీవాల్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించినవారిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు కూడా ఉన్నారు. బిల్లును ప్రవేశపెట్టిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తన చర్యను సమర్థించుకుంటోంది. ఢిల్లీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికి తీస్తున్న విజిలెన్స్ విభాగ అధిపతులను ఢిల్లీ ప్రభుత్వం బదిలీ చేస్తోందని, తద్వారా తమ అవినీతి, అక్రమాలు బయటకు రాకుండా చేస్తోందని కేంద్రం చెబుతోంది. ఈ పరిస్థితుల్లో ఉన్నతాధికారుల నియామకాలు, బదిలీలపై అధికారం లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల్లో ఉండడమే ఉత్తమమని పేర్కొంటోంది.వాస్తవానికి ఈ బిల్లు రాజకీయంగా బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య నెలకొన్న విబేధాల నుంచి పుట్టింది. బిల్లు పాసవ్వాలంటే తగినంత సంఖ్యాబలం కావాలి. లోక్‌సభలో బీజేపీకి తిరుగులేని మెజారిటీ ఉంది కాబట్టి పాసవ్వడం అక్కడ అసలు సమస్యే కాదు. కానీ చిక్కంతా పెద్దల సభగా చెప్పుకునే రాజ్యసభలోనే. అక్కడ బిల్లును సొంత బలంతో అడ్డుకునే సత్తా ఆమ్ ఆద్మీ పార్టీకి లేదు. మొత్తం 245 మంది సభ్యుల రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ బలం కేవలం 10 మాత్రమే. బీజేపీ బలం 93. కానీ బిల్లు పార్లమెంటు ముందుకొచ్చాక సమస్య ఆప్-బీజేపీది మాత్రమే కాదు. రాజ్యసభలో ప్రాతినిథ్యం కల్గిన ప్రతి పార్టీ తన వైఖరిని చాటుకునే అవకాశం ఉంటుంది. బీజేపీ సొంత బలం 93 కాగా మిత్రపక్షాలు, నామినేటెడ్ సభ్యులతో కలుపుకుంటే అధికారపక్షం బలం 111కు చేరుకుంటుంది. బిల్లు పాస్ అవ్వాలంటే కావాల్సిన మొత్తం సభలో హాజరైనవారిలో సగం కంటే కనీసం ఒక్క ఓటైనా ఎక్కువ రావాలి. 245లో 7 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అంటే మిగిలింది 238 మంది. ఓటు వేసే సమయానికి మొత్తం అందరూ సభలోనే ఉన్నారనుకుంటే.. 119 మ్యాజిక్ ఫిగర్ అవుతుంది. అంటే 120 ఓట్లు బిల్లుకు అనుకూలంగా ఉంటే పాసవుతుంది. అధికార కూటమి 111 మందితో 9 ఓట్ల దూరంలో ఆగిపోయింది.ఇదిలా ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ మొత్తానికి ఈ అంశాన్ని యావద్దేశ సమస్యగా మార్చి ప్రతిపక్ష కూటమి మద్దతు కూడగట్టగలిగారు. ఈ మధ్యనే 26 పార్టీలతో ఎ.ఔ.ఆ.ఎ.ం పేరుతో ఏర్పడ్డ కూటమి మొత్తం సంఖ్యాబలం రాజ్యసభలో 99. అందులో 33 మంది కాంగ్రెస్, 13 మంది తృణమూల్ కాంగ్రెస్, చెరో 10 మంది డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యులున్నారు. అధికార-ప్రతిపక్ష కూటములతో సంబంధం లేని తటస్థ రాజకీయ పార్టీలు సైతం రాజ్యసభలో ఉన్నాయి. వాటి సంఖ్యాబలం 28. అందులో బిజూ జనతా దళ్ (బీజేడీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ)కి చెరో 9 మంది సభ్యులున్నారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు 7, తెలుగుదేశం, జనతాదళ్ (సెక్యులర్), బహుజన్ సమాజ్ పార్టీలకు తలా ఒక సభ్యుడు సభలో ఉన్నారు. అయితే తటస్థ పార్టీల్లో బీజేడీ, వైఎస్సార్సీపీలు తమ వైఖరి ముందే ప్రకటించాయి. రెండు పార్టీలూ బిల్లుకు సానుకూలంగా ఓటేస్తామని చెప్పాయి. అంటే బిల్లుకు సానుకూలంగా ఎన్డీఏ కూటమి 111 ఓట్లకు తోడు బీజేడీ (9), వైఎస్సార్సీపీ (9) ఓట్లను కలిపితే మొత్తం సంఖ్య 129కి చేరుకుంది. తెలుగుదేశం, జేడీ(ఎస్)లు కూడా సమర్థించే అవకాశం లేకపోలేదు. ఈ లెక్కన బిల్లు పాస్ చేసేందుకు తగినంత సంఖ్యాబలం అధికార కూటమి సంపాదించుకున్నట్టే. ఒకవేళ ఈ తటస్థ పార్టీలను ప్రతిపక్ష కూటమి తమ వైపు తిప్పుకుని ఉంటే ఫలితం మరోలా ఉండేది. బిల్లు నెగ్గుతుంటా, ఓడిపోతుందా అన్న సంగతి కాసేపు పక్కనపెడితే.. కానీ అసలు ఇండియా కూటమిలో ఉన్న పార్టీల మొత్తం ఓట్లు 99 పూర్తిగా ఒకవైపుకే పడితే ఐక్యత పరీక్షలో పాసైనట్టే.

# 56 ఏళ్లు పూర్తి చేసుకున్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్

నల్గొండ- ప్రభాత సూర్యుడు



ప్రపంచంలోనే అతిపెద్దది అయిన మానవ కట్టడం, అలాగే అతిపొడవైన రాతి కట్టడం నాగార్జున సాగర్. రెండు తెలుగు రాష్ట్రాలు అయిన ఆంధ్రప్రదేశ్, తెలంగా ణలను సస్యశ్యామలంగా మార్చిన ఈ ప్రాజెక్టు నేటితో 56 ఏళ్లు పూర్తి చేసుకుంది. సరిగ్గా 56 ఏళ్ల క్రితం ఈ ప్రాజెక్టును అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ జాతికి అంకితం చేశారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చేం దుకు ఈ ప్రాజెక్టు అవసరం అని భావించా... కృష్ణా నదిపై నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు. ఇంతటి అపురూపమైన ఈ ప్రాజెక్టుకు 68 ఏళ్ల క్రితం అప్పటి ప్రధాని పండిట్ జవహార్ లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10వ తేదీన నాగార్జున సాగర్ వద్ద శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి రోజుకు 45 వేల మంది 12 ఏళ్ల పాటు శ్రమించి ఈ ప్రాజెక్టును నిర్మించారు. మొత్తం 19 కోట్ల 71 లక్షల మంది కార్మికులు ఈ ప్రాజెక్టును నిర్మించేందుకు కృషి చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మితమైన ఈ అద్భుత కట్టడాన్ని ఆవిష్కరించారు. దీన్ని 1964లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ కాలువలకు నీటిని విడుదల చేసి జాతికి అంకితం ఇచ్చారు. 1955 డిసెంబర్ 10వ తేదీన నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. అయితే 12 ఏళ్ల తర్వాత ఆయన కూతురే స్వయంగా నీటిని విడుదల చేయడం గమనార్హం. నాగార్జున సాగర్ ప్రాజెక్టు లక్షలాది ఎకరాలకు సాగునీరు వేలాది గ్రామాలకు తాగునీరు అందిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా కుడి ఎడమ కాలువల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో 22 లక్షల ఎకరాలు సాగు అవుతోంది.అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ ఋణంతో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులను చేపట్టింది.

2010 ఆగస్టు 14వ తేదిన ప్రపంచ బ్యాంకుతో దీనిపై ఒప్పందం కుదిర్చుకుంది. సెప్టెంబర్ 10వ తేదీ 2010 నుంచి ఈ పథకం అమలులోకి వచ్చింది. ఈ పథకం అంచనా వ్యయం రూ.4444.41 కోట్లు. ఇందులో 48 శాతం ప్రపంచ బ్యాంకు ఋణం. రాష్ట్ర ప్రభుత్వం వాటా 52 శాతం. ఒప్పందానికి సంవత్సరం ముందు నుంచి నిబంధనలకు లోబడి జరిగిన వ్యయంలో ప్రపంచ బ్యాంకు ఋణం వాటా రిట్రోఏక్టివ్ ఫడింగ్ ద్వారా చెల్లిస్తుంది.నాగార్జున సాగర్ కాలువలను ఆధునీకరించి నీటి సరఫరా సామర్థ్యాన్ని వృద్ధి చేస్తూ వ్యవసాయా భివృద్ధి చేయుట,వ్యవసాయ ఉత్పాదకత పెంచడం. నీటిపారుదల ఆయకట్ట అభి వృద్ధి శాఖ సామర్థ్యాన్ని పెంపు చేసి జలవనరులను బహు ముఖంగా, ప్రణాళికా బద్ధంగా జలవన రులను అభివృద్ధి చేసి నిర్వ హించడం. ఈ పథకం గరిష్ఠ లక్ష్యాలతో కూడుకుంది. ఈ పథకాన్ని ప్రధానంగా సాగునీరు ఆయకట్టు అభివృద్ధి శాఖ అమలు చేస్తుంది. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖలు ఈ పథకం అమలులో పాలు పంచుకుంటు న్నాయి. ప్రభుత్వ శాఖలకు తోడు వాలంతారి, ఆచార్యఎన్.జి.రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం, సామేతి వంటి సంస్థలు ఈ పథకం అమలులో భాగస్వాములు అయ్యాయి. అయితే 2018లో రెండు సంవత్సరాల ఆలస్యంగా ఈ పథకం పూర్తయింది.ఈ ప్రాజెక్టు వల్ల రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సిరులు పండించుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు వల్లే అన్నం మెతుకులు తింటున్నామని దేశానికి అన్నం పెడుతున్నామని ఆయక్టు రైతులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టును ఆయుకట్టు రైతులు దేవాలయంగా భావిస్తుంటారు. ఈసారి కూడా రాష్ట్రంతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. దీంతో ఈ ఏడాదికి కూడా ఆగస్టులోనే నీటిని విడుదల చేయవచ్చని రైతులు

# రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల సంజయ్**
**- కెసిఆర్ చిత్రపటానికి రైతులు పాలాభిషేకం**

కోరుట్ల - ప్రభాత సూర్యుడు



రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పిస్తూ సీఎం కేసీఆర్ తెలం గాణ ప్రజ గుండెల్లో రైతు బాంధావుడిగా నిలిచారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల సంజయ్ ఆన్నారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రక టనతో రైతన్న సంబరాలు అంబరా న్నంటాయి. తెలంగాణ రైతాంగ సంక్షేమం వ్యవసాయ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించిన సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించి, తెలంగాణ అన్నదాతలకు తీపి కబురు అందించిన సందర్భంగా కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్డు లో గల గోనె కాపు సంఘం రైతులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం రైతులు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల సంజయ్ తోకలసిసీఎం కెసిఆర్ కృతజ్ఞతలు తెలు పుతూ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రైతు రుణమాఫీ, రైతుబంధు పథకాల అమలుతో సీఎం కేసీఆర్ రైతుగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, ఎంపీపీ తోట నారాయణ, మెట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, కేడిసిసి వైస్ చైర్మన్ పాతర్ల సత్యం, వివిధ వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మంచి రోజులు రానున్నాయి

**ఎంపి రఘురామకృష్ణంరాజు**

న్యూఢిల్లీ- ప్రభాతసూర్యుడు

టీడీపీ అధినేత చంద్రబాబు సభతో పులివెందులలో పసుపు వాన కురిసిందని వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణ రాజు అన్నారు. ప్రసంగం ముగించి వెళ్లిపోతున్న చంద్రబాబును అక్కడి ప్రజలు ఇంకా మాట్లాడాలంటూ ఆపారని చెప్పారు. రాబోయే ఎన్ని కల్లో పులివెందుల నుంచి జగన్ ఓడిపోతే పరిస్థితి ఏమిటనే ఆందోళన తనలాంటి క్రమశిక్షణ కలిగిన వైసీపీ కార్యకర్తలను వేధిస్తోందని అన్నారు. పులి వెందులలో చంద్రబాబు సభ కేవలం టీజర్ మాత్రమే నని, అసలైన సినిమా ముందుందని చెప్పారు. వైనాట్ 175 అంటూ కారుకూతలు కూసిన వారికి చంద్ర బాబు సభతో మైండ్ బ్లాక్ అయిందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యేలు పులివెందులకు పరదాలు కట్టుకుని వెళు ్తంటే... చంద్రబాబు మాత్రం పులిలా వాహనమెక్కి వెళ్లారని రఘురాజు వ్యాఖ్యానించారు. ముందుగా ఊహించినట్టుగానే పులివెందుల రౌడీలు చంద్రబాబు పర్యటనకు ఆటంకాలు కలిగించేందుకు యత్నిం చారని... అయతే టీడీపీ శ్రేణులు వారిని తరిమికొట్టా రని చెప్పారు. ఈ పరిణామాలు చూస్తుంటే రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయనే విషయం అర్థమవు తోందని అన్నారు. అమరావతి ఆర్5 జోన్ లో ఇళ్ల నిర్మాణాలకు ప్రజాధనాన్ని ఉపయోగించడానికి వీల్లేదని హైకోర్టు చెప్పిందని... సుప్రీంకోర్టుకు వెళ్లినా ఇదే తీర్పు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.

# మందు కోసం డబ్బులు ఇవ్వలేదని తల్లి హత్య

మెదక్- ప్రభాత సూర్యుడు

**'మాయం అయిపోతున్నాడమ్మా మనిషి అన్నవాడు" అనే పాట అక్షర సత్యం అన్పిస్తుంది ఒకోక్కసారి.. డబ్బు కోసం కొంతమంది ఎంతకైన తెగిం చేస్తున్నారు.. డబ్బు కోసం ఎవరి ప్రాణాలు అయినా తీయడానికి సైతం వెనుకడడం లేదు.. ఒక్క క్షణం ఆలోచించడంలేదు. ఈ కోవలోకే వచ్చే ఓ ప్రబుద్ధుడు అడిగిన డబ్బు ఇవ్వలేదు అని ఏకంగా కన్నతల్లినే చంపేశాడు..మెదక్ జిల్లా హావేలి ఘనా పూర్ మండలం తొగుట గ్రామంలో చోటుచేసుకుంది..**

వివరాల్లోకి వెళ్తే..తొగుట గ్రామానికి చెందిన పుస్తె నర్సమ్మ (40)రోజువారీగా కూలి పనికి వెళ్తుండేది.అయితే నిన్న కూడా యధావిధిగా కూలి పనులకు వెళ్లి,పని ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చింది..ఇంట్లో పనులు చేసుకుంటు ఉండగా తాగడానికి డబ్బులు కావాలి అని తన తల్లిని అడిగాడు చిన్నకొడుకు భాను ప్రసాద్.. అయితే తన దగ్గర డబ్బులు లేవు అని చెప్పింది తల్లి నర్సమ్మ..నీ దగ్గర డబ్బులు ఉన్నాయి అని, కానీ నువ్వు కావాలనే డబ్బులు ఇవ్వడం లేదు అని తల్లితో వాగ్వాదం చేసాడు భాను ప్రసాద్.. ఈ నేపథ్యంలో తల్లి, కొడుకుల మధ్య మాట మాట పెరిగింది..గొడవ పడుతూ ఆవేశంతో ఊగిపోయి భాను ప్రసాద్ కత్తితో తన తల్లి పై దాడి చేసాడుదీనితో తల్లి నర్సమ్మ అక్కడిక్కడే మృతి చెందింది.. మొదటి నుండి భాను ప్రసాద్ ఇంట్లో ఏదో ఒక గొడవ చేస్తూ తన తల్లిని ఇబ్బంది పెట్టేవారు అని చెబుతున్నారు స్థానికులు.. ఇటీవలి కాలంలో మద్యానికి బానిస అయ్యాడు అని, మద్యం కోసం సొంత తల్లిన్నే పొట్టనపెట్టుకున్న ఈ పాపాత్ముడిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు గ్రామస్తులు. మరో వైపు విషయం తెలియగానే సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు నర్సమ్మను దాడి చేసి హత్య చేసిన భాను ప్రసాద్ ని అరెస్ట్ చేసారు. ఘనపూర్ పోలీసులు.. నర్సమ్మ మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# బీరప్ప ఆలయాల అభివృద్ధికి కృషి

**- మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**

హైదరాబాద్- ప్రభాత సూర్యుడు


కురుమల కులదైవమైన శ్రీబీరప్ప స్వామి ఆలయాల అభి వృద్ధికి కృషి చేస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రరణ్ రెడ్డి తెలిపారు. శ్రీబీరప్ప స్వామి ఆలయాల అభివృద్ధికి నిధుల కేటాయింపుపై శాసన మండలిలో ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం అడిగిన ప్రశ్నకు మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 శ్రీ బీరప్ప స్వామి ఆలయాల అభివృద్ధికి రూ. 7. 83 కో ట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అంతేకా కుండా దేవాదాయ శాఖలో రిజిస్ట్రరై ఉండి బీరప్ప ఆలయాల్లో అర్చకత్వం చేస్తున్నఅర్హులైన వారికి ధూప దీప నైవేద్య పథకం వర్తింపజేసే ప్రతిపాదనను పరిశీస్తామని చెప్పారు.

# ఎంబీబీఎస్ కోసం తెలంగాణకు ఏపీ విద్యార్థులు

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు

ఎంబీబీఎస్ చదువు కోసం ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పెద్ద ఎత్తున తెలంగాణకు వస్తున్నారన్నారని మంత్రి హరీష్ రావు అన్నారు. శాసనమండలిలో మంత్రి మాట్లాడుతూ.. ఏపీలోని పాత ఐదు మెడికల్ కాలేజీల్లోనే ఆంధ్రా విద్యార్థులకు 15 శాతం సీట్లు వస్తున్నాయని అన్నారు. కొత్తగా ఏర్పాటైన 26 మెడికల్ కాలేజీల్లో 100 శాతం ఎంబీబీఎస్ సీట్లు తెలంగాణ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. ఉస్మానియా ఆసుపత్రిని అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తామని ప్రకటించారు. ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై ప్రభుత్వం హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించిందని తెలిపారు.
విధుల్లో చేరిన ప్రభుత్వ వైద్యులకు ప్రైవేట్ ప్రాక్టీస్‌పై నిషేధం విధించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో కొత్తగా ఎనిమిది మెడికల్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. సీఎం కేసీఆర్ వైట్, పింక్, గ్రీన్, బ్లూ విప్లవం తీసుకొచ్చారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్, టీడీపీలు 60 ఏళ్లలో 2 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, కేసీఆర్ సర్కార్ తొమ్మిదేళ్లలో 29 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిందన్నారు. దేశంలోని మొత్తం ఎంబీబీఎస్ సీట్లలో 43 శాతం తెలంగాణ విద్యార్థులు సాధిస్తున్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ తర్వాత తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అలాగే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే డాక్టర్లను తయారుచేస్తోందని మంత్రి అన్నారు.

# టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కీ కు సన్మానం



జగిత్యాల - ప్రభాతసూర్యుడు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ సమావేశం శు క్రవారం మాజీ ఎంపీ, కమిటీ చైర్మన్ మధుయాస్కీ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జరిగింది. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, బండ శంకర్



వనస్థలిపురం డివిజన్ నూతన ఏసీపీగా నియమితులైన సంకిరెడ్డి భీమ్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఏసీపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మాజీ మండలాధ్యక్షుడు పూజారి చక్రవర్తి గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి, ఎండి అంజాద్‌లు పాల్గొన్నారు.

– అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు

# చరిత్రలో ఎన్నడూ చూడని రికార్డు స్థాయి వర్షాలు కురిశాయి

## - మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్– ప్రభాత సూర్యుడు



ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలో జరిగిన నష్టం,ప్రభుత్వం చేపట్టిన చర్యలపై శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారు. ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణారెడ్డి, శ్రీధర్ బాబు,అక్బరుద్దీన్ ఓవైసీ, సండ్ర వెంకటవీరయ్య, రఘునందన్ రావు పలువురు సభ్యులు లేవనెత్తిన సందేహాలపై మంత్రి సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ చూడని వర్షాలు 18 జూలై నుంచి 22 వరకు, 24 జూలై నుంచి 28 వరకు రెండు దఫాల్లో కేవలం 6 గంటల వ్యవధిలో భారీ వర్షాలు కురిశాయి. ప్రకృతి వైపరిత్యాలు మనం ఎవరం ఊహించలేం..దాన్ని అడ్డుకోలేం. అది సహజప్రక్రియ కానీ ముందస్తు జాగ్రత్త చర్యల వల్ల ప్రకృతి వైపరిత్యాలతో జరిగే ప్రాణ నష్టం, ఆస్థి నష్టాన్ని మాత్రం నిలువరించగలమని ముఖ్యమంత్రి కేసిఆర్ ఎప్పుడూ మాకు దిశానిర్దేశం చేస్తారు.” మొన్న వారం రోజుల పాటు గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఆకాశానికి చిల్లు పడిందా అనేంత కుండపోత వర్షాలు మనం చూశాం. ఏడాది పొడవునా కురిస్తే ఎంత వర్షపాతం అయితే నమోదు అవుతుందో... అంతే స్థాయిలో ఒక్క రోజులో కురిసిన సందర్భం చూసినం. నిజామాబాద్ జిల్లాలో నేను ప్రాతినిధ్యం వహిస్తున్న బాల్కొండ నియోజకవర్గంలోనే అత్యధికంగా వర్షాలు కురిశాయి. నా సొంతూరు వేల్పూర్ మండలంలో ఒక్కరోజు రాత్రి కేవలం 6 గం టల సమయంలోనే 46 సేం.మీ వర్షం కురిసింది.

జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్, కరీంనగర్, మహబూబాబాద్, ములుగు, జగిత్యాల్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి ఇలా 10 జిల్లాల్లో సంవత్సరం మొత్తంలో నమోదు అయ్యే వర్షపాతంలో 50శాతం కేవలం 8 రోజుల్లోనే నమోదైంది.

3. లక్ష్మీదేవిపేటలో 6 గంటల్లో 65 సెం.మీ వర్షపాతం నమోదు అయింది. వార్షిక సగటు వర్షపాతానికి 75శాతం అధికం. వాజేడు లో 6 గంటల్లో 52 సెం.మీ వర్షపాతం నమోదు అయింది.

సీఎం కేసిఆర్ ఈ కుంభవృష్టి వల్ల జరిగే నష్టాన్ని ముందే అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వల్ల వందల మంది ప్రాణాలను కాపాడాం. వరద పరిస్థితిపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం యుద్ధసన్నద్ధతతో చర్యలు చేపట్టింది. స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉదయం నుంచి రాత్రి వరకు ప్రతిక్షణం వరద పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ వరద సహాయక చర్యల్లో భాగంగా 8 ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్ 4 బోట్లు (ఒక్కో టీంకు 20–22 మంది నిస్టాతులు),విశాఖ పట్నం నుండి అదనంగా 2టీమ్స్ ఏర్పాటు చేశారు. రెండు హెలికాప్టర్లతో భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెంలలో వరద సహాయక చర్యలు చేపట్టారు. వరద బాధితు లకు ఆహారం, మెడిసిన్ అందించడం జరిగింది. ఆర్మీ వారితో మాట్లాడి 90 మందితో కూడిన టీం ను కూడా సిద్ధం చేశారు. జిల్లాల్లో ఉన్న రెగ్యులర్ ఫైర్ టీంలు అందుబాటులో ఉండగా 18 ఫైర్ టీమ్స్ (టీమ్‌కి 10 మంది) 18 బోట్లు,16 రిలీఫ్ వెహికిల్స్‌తో వరద ప్రభావిత ప్రాం తాల్లో సహాయక చర్యలు చేపట్టారు. వారు మోరంచపల్లి వరదల్లోంచి 1500 మందిని రక్షించి పునరావాస కేంద్రాలకు తరలించారని అన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి కార్యాలయం ముట్టడి

## - గ్రామ పంచాయతీ కార్మికుల అరెస్టు

జనగామ – ప్రభాత సూర్యుడు



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై శుక్రవారం నాడు పాలకుర్తిలోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు కార్యాలయం ముట్టడికి గ్రామ పంచాయతీ కార్మికులు పిలుపునిచ్చారు. పాలకుర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల నిరసన కొనసాగింది. పోలీసులు కార్మికులను ముందస్తు అరెస్టు చేసారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# వరకట్న వేధింపులకు మహిళ ఆత్మహత్య

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు

ఉప్పల్‌లో దారుణం చోటు చేసుకుంది. వరకట్న వేధింపులు భరించలేక ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన దంపతులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్‌తో సంధ్యారాణికి సంవత్సరం క్రితం వివాహం జరిగింది. పెద్దల సమక్షంలో పెళ్లి కోసమని, వరకట్నం కింద మూడు లక్షల పదివేలు క్యాష్ , పది తులాల బంగారం, ఫర్నిచర్ ఇచ్చారు. అయితే పెళ్ళికొడుకు ప్రవీణ్ కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడంతో పెళ్లయిన రెండు నెలలకే హైదరాబాద్ వచ్చి కాపురం పెట్టారు. కొద్దిరోజులు బాగానే ఉన్నారు.అంతలోనే అదనంగా వరకట్నం కావాలని సంధ్య రాణిని వేధించడం మొదలు పెట్టాడు. ఈ విషయం అమ్మాయి తల్లికి చెప్పగా అదనంగా వరకట్నం ఇవ్వలేనని అల్లుడితో చెప్పింది. దీంతో ప్రవీణ్ తన భార్య పట్ల క్రూరంగా వ్యవహరించాడు. అతని వేధింపులు భరించలేక గురువారం అర్ధరాత్రి సంధ్యారాణి ఆత్మహత్య చేసుకుంది.విషయం తెలుసుకున్న సంధ్యారాణి తల్లి ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ నిర్వహిస్తున్నారు..

# మంత్రి మాల్లారెడ్డి ఒక బ్రోకర్

మేడ్చల్ – ప్రభాత సూర్యుడు

మంత్రి మల్లారెడ్డిని బ్రోకర్ మల్లారెడ్డి అంటూ సంబోధించారు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి. గత ఎన్నికల్లో నాకు కాంగ్రెస్ టికెట్టు ఇప్పించినట్లు బోగస్ ప్రచారం చేసుకున్న మల్లారెడ్డి నేను వద్దని వదిలేసిన టీఆరెస్ టికెట్టును బ్యారమాడి కొన్నుకున్న బ్రోకర్ అంటూ మల్లారెడ్డిని ఘాటైన పదజాలంతో విమర్శించారు. మేడ్చల్ లో మీడియాతో మాట్లాడిన కే ఎల్ ఆర్, మల్లారెడ్డి రాజకీయ బ్రోకర్ అని, డబ్బులిచ్చి టికెట్టు తెచ్చుకోవడం, డబ్బు లు దండుకుని మున్సిపల్, గ్రామ పంచాయతి ఎన్నికల్లో టికెట్లు అమ్ముకోవడం మల్లారెడ్డికే చెల్లిందన్నారు. కే ఎల్ ఆర్ రాజకీయాల్లోకి వచ్చిన నాడు మల్లారెడ్డి కల్తీ పాలమ్ముకుంటున్నాడని విమర్శించారు. మేడ్చల్ లో కాంగ్రెస్ ఎవరికి టికెట్టు ఇచ్చినా సమిష్టిగా పని చేసి గెలుస్తామని, మల్లారెడ్డిని చిత్తుగా ఓడించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

# అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు

ఒడిశా రాష్ట్రం నుండి హైదరాబాద్ కు అక్రమంగా తరలిస్తున్న ఒక అంతరాష్ట్ర ముఠాను అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనాల తనిఖీలలో బాగంగా ఈ ముఠా గుట్టురట్టయినట్లు రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహన్ మీడియాకు వెల్లడించారు. రాచకొండ పోలీసుల అదుపులో ఒక ప్రొఫెషనల్ డ్రగ్ పెడ్లర్ అరెస్ట్ చేసారు. అతని వద్దనుండి 42 లక్షల రూపాయల విలువ గల మూడు లీటర్ల హాష్ ఆయిల్ ను స్వాధీనం చేసుకున్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడ్డ అజ్మీరా సూర్య అనే వ్యక్తి సులభంగా డబ్బులు సంపాందించాలనే ఉద్దేశ్యంతో ఈ హాసిష్ ఆయిల్ ను ఒడిశా రాష్ట్రం నుండి తెచ్చి ఒక ముఠాను ఏర్పాటు చేసుకుని విక్రయిస్తున్నారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు భువనగిరి ఎస్.వో.టి పోలీసులు ఆలేరు పోలీసుల సాయంతో అరెస్ట్ చేశారని అయన వెల్లడించారు.

# అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. ఖుతుబొద్దిన్ పాషా



మెట్‌పల్లి – ప్రభాత సూర్యుడు

అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా డిమాండ్ చేశారు.

శుక్రవారం టిపిసిసి డెలికేట్ సుజిత్ రావు నివాసంలో స్థానిక విలేకరు లతో ఆయన మాట్లాడుతూ ఇటీవల హుజూరా బాద్ నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అర్హులైన సుమారు 180 మందికి ఇళ్ల స్థలాలను ఇప్పించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హుజురాబాద్ నియోజక వర్గంలో 180 మంది విలేకరులకు ఇళ్ల స్థలాలను ఇప్పించడం గొప్ప విషయమన్నారు. అయితే ఇదే తరహాలో కోరుట్ల నియోజకవర్గంలో సైతం అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు పత్రికా రంగంలో ఎనలేని సేవలను అందిస్తున్నారని గుర్తు చేశారు. ఎంతోమంది జర్నలిస్టులకు సైతం సొంత ఇల్లు లేవని, వారందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పిం చాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు.

అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టును గుర్తించి ఇళ్ల స్థలాలను మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వమే వారికి ఇంటి నిర్మాణాలను ఉచితంగా చేపట్టి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఫిషేర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్దం ప్రశాంత్, కోరే రాజకుమార్,ఘని సింగ్,ఎండి. అన్వర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రియురాలి కోసం భర్త హత్య

మెదక్– ప్రభాత సూర్యుడు

సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా నరికి చంపేశారు. జిల్లాలోని రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో ఇవాళ (శుక్రవారం) ఉదయం కృష్ణ హత్యకు గురయ్యాడు. అయితే, వివరాల్లోకి వెళితే.. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియురాలి భర్తను ప్రశాంత్ అనే యువకుడు చంపేశాడు.కంట్లో కారం పొడి చల్లి, కర్రలు, రాడ్లతో కృష్ణను చితకబాదిన ప్రశాంత్ దారుణంగా హత్య చేశాడు. కృష్ణ భార్యకి అదే గ్రామంలో ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న ప్రశాంత్ కి గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతుంది. గతంలో వివాహేతర సంబంధం కారణంగా ప్రశాంత్, కృష్ణ కుటుంబాల మధ్య గొడవలు కూడా జరిగినట్లు స్థానికులు తెలిపారు. అయితే, గొడవల కారణంగా కృష్ణ భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో తన ప్రియురాలు వెళ్లిపోవడానికి కారణం కృష్ణనే అంటూ పగ పెంచుకున్న కృష్ణ ఈ దారుణ హత్యకు పాల్పడ్డాడు. హత్య చేసిన తర్వాత రాయికోడ్ పోలీస్ స్టేషన్లో నిందితుడు లొంగిపోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈ దారుణ హత్యపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ హత్య కేసులో మృతుడి భర్య హస్తం కూడా ఏమైన ఉందా అనే విధంగా పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారు.. ఎన్నాళ్ల నుంచి కృష్ణ భార్య, ఆటో డ్రైవర్ ప్రశాంత్ మధ్య అక్రమ సంబంధం కొన సాగుతుంది అనే దానిపై విచారణ జరుగుతుంది.

# వైద్యారోగ్యరంగంపై ఓవైసీ ప్రశంసలు

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు

తెలంగాణ వైద్యారోగ్య రంగం అభివృద్ధి పై అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఓవైసి ప్రశంసల జల్లులు కురిపించారు. సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి, మంత్రి హరీశ్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. మెడికల్ కాలేజీల ఏర్పాటులో, ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వానిది గొప్ప కృషి, సరికొత్త రికార్డ్ అంటూ ప్రశంసలు ఇచ్చారు.

# అసెంబ్లీ ముట్టడించిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు

శుక్రవారం నాడు తెలంగాణ శాసన సభను కాంగ్రెస్ నేతలు ముట్టడించారు. ముట్టడించడానికి వచ్చిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేసారు. వరద బాధితులకు తక్షణమే నష్ట పరిహారం అందించాలని అందోళన కారులు డిమాండ్ చేసారు.



# శంషాబాద్ ఎయిర్ పోర్టులో బంగారం పట్టివేత

రంగారెడ్డి – ప్రభాత సూర్యుడు

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరోసారి బంగారం పట్టుపడింది. విశ్వసనీయ సమాచారం మేరకు కస్టమ్స్ అధికారులు శుక్రవారం నాడు శంషాబాద్ విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 461 గ్రాముల బంగారం పట్టివేసారు. దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన నిందితుడి నుండి 28 లక్షల విలువ చేసే బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మహిళలు ధరించే చీరలకు బంగారు తీగలను అల్లుకుని నిందితుడు వచ్చాడు.

# రైల్వే దొంగల ముఠా అరెస్టు

సికింద్రాబాద్– ప్రభాత సూర్యుడు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో మహిళల దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న మహారాష్ట్రకు చెందిన ఐదుగురు ముఠా సభ్యులను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసారు. నిందితుల నుండి ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులంతా మహారాష్ట్రలోని బీడ్ ప్రాంతానికి చెందిన ముఠాగా గుర్తించారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు రైలు ఎక్కుతున్న మహిళల వద్ద దృష్టి మరల్చి చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి పట్టుకున్నారు.

# గుత్తేదారు దారుణ హత్య

యాదాద్రి– ప్రభాత సూర్యుడు

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో దారుణ హత్య జరిగింది. మృతుడుసూర్యాపేట జిల్లా జవహర్ నగర్‌కు చెందిన వారణాసి లింగయ్య వరి నాట్లువేసే గుత్తేదారుగా గుర్తించారు. లింగయ్యను హత్య చేసిన దుండగులు ఎనిమిది లక్షల నగదును ఎత్తుకెళ్లినట్లు సమాచరం. డబ్బుల కోసమే హత్య జరిగినట్లు పోలీసుల వెల్లడించారు. సంఘటనా స్థలానికి డాగ్‌స్కాడ్, క్లూస్‌టీం చేరుకున్నాయి.

# సుప్రీం తీర్పు బీజేపీకి హెచ్చరిక

## - ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు

సుప్రీంకోర్టు తీర్పు దేశ ప్రజల విజయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. రాహుల్ గాంధీ పై వేసిన అనర్హత వేటు విషయంలో మేము న్యాయస్థానాన్ని నమ్ముకుని ఉన్నాం. బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయం గెలిచింది. సుప్రీంకోర్టు స్టేతో మాకు , మా కార్యకర్తలకు ఎంతో ధైర్యం వచ్చిందని అన్నారు. రాహుల్ గాంధీ గొంతునొక్కాలనుకున్న బీజేపీ కి సుప్రీం తీర్పు ఒక హెచ్చరిక అని అన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215